



నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 23, ఏప్రిల్ 2024

పేజీలు: 04


# చిన్నన్నపై చిన్నచూపేలా?

## కార్నర్ మీటింగ్‌లు, ఆత్మీయ సమ్మేళనాలకు అందని ఆహ్వానం..

## నేటి సీఎం సభకు చిన్నారెడ్డి వర్గీయులు వెళ్తారో.. లేదోనన్న అనుమానాలు..





వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)
-జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:

అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి వనపర్తిలో అడుగడుగునా అవమానాలు ఎదురవుతున్నాయి. రాష్ట్ర క్యాబినెట్ హోదా కగిన ఆయనను కాదని పక్క జిల్లాల మంత్రులకు ఇక్కడి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రాధాన్యం ఇస్తుండడం రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీస్తోంది. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గత నాలుగు రోజుల క్రితం వనపర్తిలో జరిగిన కార్నర్ మీటింగ్‌కు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, పక్క నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూప్ల కృష్ణారావులను ఎమ్మెల్యే మెగా రెడ్డి వెంట బెట్టుకొని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మేఘారెడ్డి పట్టణంలోని రాజీవ్ చౌక్ లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ నాది, చిన్నారెడ్డిది ఇంటి సమస్య అని బాహాటంగా పేర్కొన్నారు. దీంతో చిన్నారెడ్డినీ మీటింగ్ కు మెగా రెడ్డి పిలవ లేదో.. ఒకవేళ పిలిస్తే చిన్నారెడ్డి రాలేదో తెలియదు కానీ.. అభ్యర్థి మల్లు రవి, మిగతా 2లో..




# కాంగ్రెస్ కన్నతల్లి లాంటిది!

## ఇందిరమ్మ పాలనలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం



### అధికారంలోకి వచ్చిన 4నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు

### బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలు..

### కాంగ్రెస్‌లో చేరిన జాంప్లతండా వాసులు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి..

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

కాంగ్రెస్ పార్టీ కన్న తల్లి లాంటి దని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం గోపాల్ పేట మండలం జాంప్ల తండా గిరిజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంరమ్మ పాలనలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు న్యాయం జరిగిందని, మిగతా 2లో..



# రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు

**నేటి ఫోకస్ న్యూస్ వేములపల్లి ఏప్రిల్ 22:**

ప్రస్తుతం జరుగుతున్నటువంటి లోక్ సభ ఎన్నికలలో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెపించాలని,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు అన్నారు. వివరాలులోకెళితే జరుగుతున్నటు వంటి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ గా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లును రా ష్ట్ర నాయకత్వం నియమించడంతో సోమవారం మండల కేంద్రంలో వేములప్ల మండల ఎస్సీ సెల్ మండల అధ్య క్షుడు పుట్టల (కొమ్ము) వెంకన్న, మండల కాంగ్రేస్ అధ్య క్షుడు మాలి కాంతరెడ్డి అధ్యక్షతన వారికి సన్మాన కార్య క్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నల్గొండ పార్లమెంటు పరిధిలోని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుడుగా పనిచేసి పార్లమెంట్ అభ్య ర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని లక్ష పైచిలుకు మెజార్టీతో గెపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట ల పెద్ద వెంకన్న, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తంగేళ్ల సత్తిరెడ్డి, ఎన్ఎస్‌యుఐ నాయకులు బొంగర్ల వినోద్, వేములప్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు పుట్టల జానయ్య, పగడాల వెంకన్న, కోట సుందర్ పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి పార్లమెంటులో పట్నం సునీత మహేందర్ రెడ్డిదే గెలుపు..

- ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి
- నాచారం కాంగ్రెస్ ఆరవ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా నాచారం ఆరవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా నాచారం డివిజన్ పరిధిలో ఇందిరానగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగిం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల కరపత్రాలను ప్రజలకు వివరిస్తూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# చిన్నన్నపై చిన్న చూపేలా?

(మొదటిపేజీ తరువాయి..)

మంత్రి జూపల్లి కృష్ణారావు, శివసేనారెడ్డిలు అయినా సమాచారం ఇవ్వాలి కదా అంటూ వనపర్తిలో ప్రజలు చర్చించుకుంటున్నా. ఓ క్యాబినెట్ హోదా ఉన్న వ్యక్తి యిలాఖాలోకి వచ్చేటప్పుడు కనీస ధర్మంగా మంత్రి అయినా సమాచారం ఇచ్చి ఉంటే బాగుండేదని పలువురు అనుకుంటున్నారు. ఇదే క్రమంలో తాజాగా సోమవారం ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా జిల్లా కేంద్రంలోని నంది హిల్స్‌లో గల ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి సైతం చిన్నారెడ్డి హాజరు కాలేదు. దీంతో పాటుగా రేవల్లి గోపాల్పేట, పెద్దమందడి ఖిల్లా ఘనపురం, పెబ్బేరు శ్రీ రంగాపురం మండలాల్లో జరిగిన సమావేశాలకు చిన్నారెడ్డి జాడేలేదు. 45 ఏళ్లుగా ఒకే పార్టీలో అధికారం ఉన్నా లేకపోయినా అంటిపెట్టుకొని ఉండడం మామూలు విషయం కాదని ఆరు నెలల కిందట పార్టీ మారి అనూహ్యంగా అవకాశం రావడంతో అందలమెక్కి చిన్నారెడ్డిని కించపరిచేలా ఎమ్మెల్యే మేఘారెడ్డి వ్యవహరించడం వంటివి రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తున్నాయి. దీనికి తోడు జిల్లా అధ్యక్షుడి పేరును గతంలో పీసీసీ కి చిన్నారెడ్డి రిఫర్ చేయడంతో రాజేంద్రప్రసాద్ యాదవ్ డిసిసి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఆయనను సైతం ఏ కార్యక్రమం చేపట్టినా సమాచారం ఇవ్వకపోవడంతో బడుగు బలహీన వర్గాలను అనగదొక్కుతున్నారని సోషల్ మీడియా వేదికగా రాజేంద్రప్రసాద్ యాదవ్ ఇటీవల ఓ వీడియో విడుదల చేసి ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నన్నకే అవగాహన ఎక్కువ!పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలవాలంటే ప్రత్యర్థి పార్టీ నాయకులను సైతం కలుపుకొని వెళతారనే పేరుం. అలాంటి ఆ పార్టీలో గ్రామస్థాయి నుంచి నియోజకవర్గంలో అణువణువు తెలిసిన చిన్నారెడ్డికి ఉన్నంత అవగాహన మరి ఎవరికీ లేదు. ఎన్నో సందర్భాల్లో మేఘారెడ్డి తాను చాలా గ్రామాలు, పట్టణాల్లోని వీధులు తిరగకపోయినా ప్రజలు, కాంగ్రెస్ గాలో తనపై ప్రేమతో ఓట్లు వేసి గెపించారని బాహాటంగానే చెప్పుకుంటారు. అలాంటిది అత్యంత కీలకమైన పార్లమెంట్ ఎన్నికల్లో చిన్నారెడ్డిని వనపర్తి నియోజకవర్గంలో ప్రతి కార్యక్రమంలో పిలవకుండా చిన్న చూపు చూసేలా వ్యవహరిస్తుండడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్ వేదికగా, డిసిసి వేదికగా వివాదాలకు దూరంగా ఉండాలని భరిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇతర రాజకీయ పార్టీలను కాంగ్రెస్ లో చేర్చుకోవడంపై చిన్నారెడ్డి ఫోకస్ చేయడం కూడా ఎమ్మెల్యే మెగా రెడ్డి వర్గానికి మింగుడు పడడం లేదు. అలాగే నేడు బిజినపల్లి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు కూడా సమాచారం లేకపోవడంతో చిన్నారెడ్డి వర్గీయులు సభకు వెళ్తారో లేదో అనుమానమే. చిన్నారెడ్డి గతమెంతో ఘనంరాష్ట్ర రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్యలకు ధీటుగా గుర్తింపు పొంన చిన్నారెడ్డి తెలంగాణ వాదాన్ని 23 ఏళ్ల కిందట 41 మం ఎమ్మెల్యేలను ఏకతాటిపైకి తెచ్చి మలిదశ తొలి ఉద్యమ నేతగా వనపర్తి వేదికగా ఢిల్లీ పెద్దలకు నినదించారు. 45 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీనే అంటిపెట్టుకొని అంకిత భావంతో పనిచేస్తుండడంతో ఐదు నెలల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండో జాబితాలో చిన్నారెడ్డి పేరును మార్చి మేఘారెడ్డికి టికెట్ కేటాయించారు. పార్టీలో చిన్నారెడ్డికి ఉన్న గుర్తింపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ హోదాతో కూడిన ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిని కట్టబెట్టి గౌరవం కల్పించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాగైనా మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకోవాలని ఎంతో శ్రమిస్తున్నారు. కానీ వనపర్తిలో జరుగుతున్న పరిణామాలపై దృష్టి పెట్టారో లేక వేచి చూసే ధోరణిలో ఉన్నారో తెలియదు కానీ చిన్నారెడ్డిని కలుపుకొని పోకుంటే కాంగ్రెస్ అభ్యర్థికి వనపర్తి నియోజకవర్గంలో నష్టం జరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కాంగ్రెస్ కన్నతల్లి లాంటిది!

(మొదటిపేజీ తరువాయి..)

జరుగుతుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలు జరిగాయన్నారు. అందరం కలసి కట్టుగా బీఆర్ ఎస్ పార్టీని బొందపెడుదామని ఆయన పిలుపునిచ్చారు. బుద్దారం రిజర్వాయర్ ఏర్పాటులో అందరికీ న్యాయం చేయడమే నా లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. బుద్దారం అనుబంధ తండాల్లో ఏ సమస్యలు ఉన్న గుర్తించి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.



బుద్దారం రిజర్వాయర్ లో భూములు కోల్పోతున్న రైతుల వివరాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకపోయిన్నట్లు ఆయన గుర్తు చేశారు. హోపదేళ్ల బీఆర్ఎస్‌హోపాలనలో ఎవరిని పట్టించుకోలేదనీ,కేవలం కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్యశీలారెడ్డి, అచ్చుత రామారావు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు నాయకులు సత్య శిలా రెడ్డి, స్థానిక నాయకుడు జాంప్లా నాయక్, చంద్రయ్య, పెంటరావు, కోటిరెడ్డి, కోదండం, శంకర్ నాయక్, నరేందర్ గౌడ్, మధుకర్, హామ్య నాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి నేత్రాలయ క్వాలిటీ ఐ కేర్ హాస్పిటల్ ప్రారంభం

## – ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

నాచారంలో ఆర్ బి ఎల్ బ్యాంకు పైన ఉన్న రెండువ అంతస్తులో సాయి నేత్రాలయ క్వాలిటీ ఐ కేర్ ఆస్పత్రిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కసి ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలతో కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేసినటువంటి యాజమాన్యాన్ని అభినందించారు అదేవిధంగా సాయి నేత్రాలయ క్వాటీ ఐ కేర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ దృశ్య మాట్లాడుతూ ఆధునాతన సౌకర్యాలతో సామాన్య ప్రజలకు సైతం అందుబాటు ధరలతో కంటి చికిత్స అందించాలనే లక్ష్యంతో సాయి నేత్రాలయ క్వాలిటీ కేర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని పొద్దున పది గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో వైద్యులు ఉంటారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి, సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, భూపాల్ రెడ్డి, రాజబాబు, దేవులపల్లి యాదగిరి, అశోక్ పాల్గొన్నారు.








# మల్కాజ్‌గిరిలో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

■ **ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**

**నేటి ఫోకస్ న్యూస్, కాప్రా:**

ఏఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం మార్కండేయ నగర్ పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇంచార్జీ జహంగీర్ పాషా, సోమ శేఖర్ రెడ్డి ,కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నా కోసం కష్టపడి ప్రతి గడప తిరుగుతూ మీరే ఒక అభ్యర్థిగా అనుకొని ప్రచారంలో పాల్గొని నా విజయానికి కృషి చేసిన మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ అదే విధంగా మన ఉప్పల్ నివాసి మన పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వాదంతో మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి ఎంచుకోవడం జరిగిం. నా గెలుపుకు ఏ విధంగా అయితే కష్టపడి పని చేస్తారో అదే విధంగా మన రాగిడి లక్ష్మారెడ్డి కోసం కూడా పనిచేసి భారీ మెజారిటీతో గెపించాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇంచార్జ్ జహంగీర్ పాషా మాట్లాడుతూ ప్రాంతేతరులు మన మల్కాజ్గిరి నియోజకవర్గంలో బరిలో ఉన్నారని మన ప్రాంత వ్యక్తిని మనం గెపించుకోవాలని దానికి తగిన విధంగా కార్యాచరణ ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ప్రతి ఒక్కరు గడపగడప సందర్శిస్తూ ప్రచారంలో పాల్గొనాలని అలాగే గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు మన గెలుపుకు సహాయపడతాయని అన్నారు. ఈ సందర్భంగా సోమ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలను అమలుకు నోచుకోలేదని కాలయాపన చేస్తూ సమయం గడుపుతున్నారని, గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిపివేయబడ్డాయని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ సమయం నుండి గత 20 ఏళ్లుగా ఎంతో పటిష్టమైన పార్టీ నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకుందని పార్టీ కోసం కష్టపడి పనిచేసి నిస్వార్థంగా సేవలంంచే గొప్ప నాయకత్వం బీఆర్ఎస్ పార్టీలో ఉందని అన్నారు. నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి కుమార స్వామి , బేతాళ బాలరాజు , మనెమ్మ ,లక్ష్మి నారాయణ పటేల్, మురళి పంతులు, శిరీష రెడ్డి, రహీమ్ పాల్గొన్నారు.

# ఓట్ల కోసమే అబద్ధపు హామీలు



■ **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసమే కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి, అమలు చేయడంలేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గోపాల్ పేట్ మండల కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలిసి సోమవారం ఇంటింటికి ప్రచార నిర్వహించి అనంతరం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగాహాకేసీఆర్ పదేళ్ల కాలంలో లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన 30 వేల ఉద్యోగాలకు రేవంత్ ప్రభుత్వం నియామక పత్రాలు ఇచ్చి, తమే ఇచ్చామని ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలోప్రభుత్వ సంక్షేమ పథకాలను, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే, రాజ్యాంగం రద్దవుతుందని అన్నారు.ఆయన పేదల బతుకులు చీకటి యుగంలోకి వెళ్తాయన్నారు. తరతరాలుగా అణిచివేతకు గురైన కులాలు మళ్లీ అన్యాయానికి గురవుతారన్నారు. ప్రచార కార్యక్రమంలో జెడ్పీటీసీ బోర్ల భీమన్న, సీనియర్ నాయకులు దొడ్ల రాములు, విజయ్ మోహన్, ఎంపీపీ సేనాపతి, తిరుపతయ్య, మాజీ మండల అధ్యక్షులు బాలరాజు, వైస్ ఎంపీపి చంద్రశేఖర్, శ్రీనివాసులు, వేణు పాల్గొన్నారు.

